# జిల్లా విద్యాశాఖ, విశాఖపట్నం

## 10వ తరగతి పరీక్షలలో సంస్కరణలు

జాతీయ విద్యా ప్రణాళిక పరిధి పత్రం -2005, రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం - 2011 మరియు విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ఎస్.సి.ఇ.ఆర్.టి. పాఠ్యప్రణాళికల్లో సంస్కరణలు చేపట్టింది. ఇందులో భాగంగా 1 నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలను సమూలంగా మార్పుచేయడం జరిగింది. 2012-13 విద్యా సంవత్సరం నుండి నిరంతర సమగ్ర మూల్యాంకనా విధానం అమలులోకి వచ్చి ప్రస్తుతం విద్యా సంస్థలో 1 నుండి 9వ తరగతి వరకు అమలవుతుంది.

నిరంతర సమగ్ర మూల్యాంకనా విధానాన్ని 10వ తరగతికూడా వర్తింపజేస్తూ 2014-15 విద్యా సంవత్సరం నుండి 10వ తరగతికి నూతన పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టడం జరిగింది. 2014-15 విద్యా సంవత్సరం నుండి 10వ తరగతికి నిరంతర సమగ్ర మూల్యాంకనా విధానాన్ని అమలుచేస్తూ జి.వో.ఎమ్.ఎస్.నెం. 17ద్వారా ప్రభుత్వం మే 14, 2014 తేదీన ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా 9 మరియు 10వ తరగతులకు పరీక్షావిధానాల్లో సంసర్కణలు చేపట్టడం జరిగింది.

ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ మరియు ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ మేనేజ్‌మెంట్స్‌లో గల సెకండరీ పాఠశాలలు అన్నీ ఈ విధానాన్ని తప్పక పాటించాలి. 2014-15 విద్యా సంవత్సరం నుండి 9 మరియు 10 తరగతులకు నూతన సంస్కరణల ఆధారంగా పరీక్షలు నిర్వహించాల్సి వుంటుంది. కావున ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల అవగాహన నిమిత్తం సదరు ఉత్తర్వుల్లోని అంశాలు ఇక్కడ పొందుపరచడం జరిగింది.

**పరీక్షల్లో పేపర్ల సంఖ్య:**

- భాషలకు సంబందించి ఒక్కొక్క భాషకు ఒకటి చొప్పున 3 పేపర్లు ఉంటాయి.
- భాషేతర సబ్జెక్టులకు ఒక్కొక్క సబ్జెక్టుకు రెండు చొప్పున 6 పేపర్లు వుంటాయి. మొత్తం 9 పేపర్లతో పరీక్షలు నిర్వహిస్తారు.
- భాషకు చెందిన సబ్జెక్టులో (తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ వగైరా) ఒక పేపరు మాత్రమే వుంటుంది.
- భాషేతర సబ్జెక్టులో (సైన్సు, సోషల్ స్టడీస్, గణితం) ఒక్కొక్క సబ్జెక్టుకు రెండు పేపర్లు ఉంటాయి.
- సైన్స్ పేపర్-1లో బైలాజికల్ సైన్స్, సైన్స్ పేపర్-2లో ఫిజికల్ సైన్స్ ఉంటాయి.
- సోషల్ స్టడీస్ పేపర్-1లో జాగ్రఫీ మరియు ఎకానమిక్స్, సోషల్ స్టడీస్ పేపర్-2లో హిస్టరీ మరియు సివిక్స్
- గణితం పేపర్ -1లో నంబర్స్, సెట్స్, ఆల్‌జీబ్రా, ప్రొగ్రెషన్స్, కోఆర్డినేట్ జామెట్రీ, గణితం పేపర్ -2లో జామెట్రీ, ట్రిగనోమేట్రీ, మెన్సురేషన్, స్టాటిస్టిక్స్, ప్రోబబిలిటీ వగైరా ఉంటాయి.

**పరీక్షలు - మార్కులు :** పరీక్షల్లో 9 పేపర్లు మరియు వాటికి కేటాయించిన మార్కులు ఈ క్రిందివిధంగా ఉంటాయి.

| Subject | | Total Marks | Marks for final | Internal assessment |
|---|---|---|---|---|
| 1. | ప్రథమ భాష (తెలుగు/హిందీ/ఉర్దూ వగైరా) | 100 మార్కులు | 80 మార్కులు | 20 మార్కులు |
| 2. | ద్వితీయ భాష (తెలుగు/హిందీ) | 100 మార్కులు | 80 మార్కులు | 20 మార్కులు |
| 3. | తృతీయ భాష (ఇంగ్లీషు) | 100 మార్కులు | 80 మార్కులు | 20 మార్కులు |
| 4. | గణితం పేపర్ - 1 | 50 మార్కులు | 40 మార్కులు | 10 మార్కులు |
| 5. | గణితం పేపర్ - 2 | 50 మార్కులు | 40 మార్కులు | 10 మార్కులు |
| 6. | సైన్సు పేపర్ - 1 (బైలాజికల్ సైన్సు) | 50 మార్కులు | 40 మార్కులు | 10 మార్కులు |
| 7. | సైన్సు పేపర్ - 2 (ఫిజికల్ సైన్సు) | 50 మార్కులు | 40 మార్కులు | 10 మార్కులు |
| 8. | సోషల్ స్టడీస్ పేపర్ - 1 | 50 మార్కులు | 40 మార్కులు | 10 మార్కులు |
| 9. | సోషల్ స్టడీస్ పేపర్ - 2 | 50 మార్కులు | 40 మార్కులు | 10 మార్కులు |
| **మొత్తం మార్కులు** | | **600** | **480** | **120** |

**మార్కుల భారత్వం - పరీక్షాసమయం :**

- **భాషా సబ్జెక్టులకు**: 100 (80% + 20%) మార్కులకు పేపరు వుంటుంది. పరీక్షా సమయం 3 గంటలు. అదనంగా 15 నిముషాలు పరీక్షపత్రం చదువుకోవడానికి సమయం కేటాయించబడింది.
- **భాషేతర సబ్జెక్టులకు:** గణితం, సైన్సు, సోషల్‌స్టడీస్ పేపర్లలో ప్రతీ సబ్జెక్టుకు రెండు పేపర్లు వుంటాయి. ప్రతీ పేపరు 50 (40% + 10%) మార్కులకు వుంటుంది. పరీక్షాసమయం 2 గంటల 30 నిముషాలు. అదనంగా 15 నిముషాలు పరీక్షపత్రం చదువుకోవడానికి సమయం కేటాయించబడింది.
- 9వ తరగతివారికి మూడవ సమ్మేటివ్ పరీక్ష పాఠశాల స్థాయిలోనే నిర్వహించబడుతుంది. 10వ తరగతివారికి ప్రభుత్వ పరీక్షల విభాగం వారు నిర్వహిస్తారు.
- ప్రతీ సబ్జెక్టు 80% మార్కులకు నిర్వహిస్తారు. మిగిలిన 20% మార్కులు ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా కేటాయిస్తారు.
- 20% మార్కులను పాఠశాలలో నిర్వహించిన నాలుగు ఫార్మేటివ్ అసెస్‌మెంట్‌లలో వచ్చిన మార్కులను సరాసరి చేసి పబ్లిక్ పరీక్షల మార్కులకు కలుపుతారు.
- రోజుకు ఒక పేపరుకు మాత్రమే పరీక్షను నిర్వహిస్తారు.

**సమ్మేటివ్ అసెస్‌మెంట్ :**

- 9 మరియు 10వ తరగతులకు ఒక విద్యా సంవత్సరములో 3 సమ్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌లను నిర్వహించాలి. 10వ తరగతి విద్యార్థులకు మూడవ సమ్మేటివ్ టెస్ట్‌గా పబ్లిక్ పరీక్షలను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహిస్తుంది.
- 1 మరియు 2వ సమ్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌లను పాఠశాలలోనే 80% మార్కులకు నిర్వహించాలి. మిగిలిన 20% మార్కులను ఫార్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌ల ద్వారా కేటాయించాలి.
- 9వ తరగతికి మూడు సమ్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌లను, 10వ తరగతికి 1 మరియు 2వ సమ్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌లను పబ్లిక్ పరీక్షల మోడల్‌లో నిర్వహించాలి.

**ఇంటర్నల్ & ఎక్స్‌టర్నల్ వెయిటేజ్ :**

- సమ్మేటివ్ మరియు పబ్లిక్ పరీక్షలకు ప్రతీ సబ్జెక్టుకు 80% మార్కులకు నిర్వహించాలి. 20% మార్కులను ఈక్రింది తెలిపిన విధంగా ఫార్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్ ద్వారా కేటాయించాలి.

  1. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు – 5 మార్కులు
  2. పిల్లల నోట్‌పుస్తకాలలో సొంతంగా రాసిన జవాబులు – 5 మార్కులు
  3. ప్రాజెక్టు పనులు – 5 మార్కులు
  4. లఘుపరీక్ష – 5 మార్కులు

- లఘుపరీక్ష ఎన్ని మార్కులకైనా నిర్వహించవచ్చు. కాని 5 మార్కులకు తగ్గించి రికార్డుచేయాలి.
- ఫార్మేటివ్ టెస్ట్‌ల నిర్వహణకు ప్రతీ సబ్జెక్టుకు రెండు నోట్‌బుక్స్‌ను పెట్టాలి. ఒక నోట్‌బుక్‌లో పైన తెలిపిన 1,2,3,4 ఐటెమ్స్‌తో ఈ క్రింది టేబుల్‌ను గీయాలి. ఈ టేబుల్‌లో విద్యార్థి సాధించిన మార్కులను నమోదుచేయాలి. రెండవ అంశానికి సంబంధించి ప్రత్యేకంగా మరొక నోట్‌బుక్‌ను పెట్టాలి. మోడరేషన్ కమిటీ పాఠశాలను సందర్శించినపుడు వీటిని తనిఖీచేస్తుంది.

| ఫార్మేటివ్ టెస్ట్ | పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు (5) | * పిల్లల నోట్‌పుస్తకాలలో సొంతంగా రాసిన జవాబులు (5) | ప్రాజెక్టు పనులు (5) | లఘుపరీక్ష (5) | మొత్తం (20) |
|---|---|---|---|---|---|
| ఫార్మేటివ్ టెస్ట్-1 | | | | | |
| ఫార్మేటివ్ టెస్ట్-2 | | | | | |
| ఫార్మేటివ్ టెస్ట్-3 | | | | | |
| ఫార్మేటివ్ టెస్ట్-4 | | | | | |

*** ఈ సామర్థ్యం కోసం ప్రత్యేకంగా ఒక నోట్‌పుస్తకం పెట్టాలి.**

- ప్రతీ సబ్జెక్ట్‌కు నాలుగు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌ల నిర్వహించి వాటి సరాసరిని (20% మార్కులను) పబ్లిక్ పరీక్షలకు కేటాయించాలి.
- భాషేతర సబ్జెకు (సైన్సు, గణితం, సోషల్ స్టడీస్)లలో రెండు పేపర్లలోను ఫార్మేటివ్ అసెస్‌మెంట్ టెస్ట్‌లు తప్పక నిర్వహించాల్సి వుంటుంది. ఉదా॥కు గణితంలో పేపర్ 1&2లు రెండింటికి ఫార్మేటివ్ టెస్ట్‌లు నిర్వహించాలి.

**ఇంటర్నల్ మార్కుల మానిటరింగ్ :**

- 10వతరగతి 4వ సమ్మేటివ్ అసెస్‌మెంట్ అయినవెంటనే మార్కుల కేటాయింపు మరియు రికార్డులయందు నమోదును ప్రధానోపాధ్యాయుడు తప్పనిసరిగా పరిశీలించాలి.
- మోడరేషన్ కమిటీని జిల్లా విద్యాశాఖాధికారి నియమిస్తారు.
- ఈ కమిటీ పాఠశాలను తనిఖీ చేయునపుడు ఆయా రికార్డులను పరిశీలన నిమిత్తం చూపించాల్సి వుంటుంది.
- రెండు లేదా మూడు మండలాలకు చెందిన 10 నుండి 15 పాఠశాలలను ఒక యూనిట్‌గా పరిగణించి మోడరేషన్ కమిటీ పరిశీలిస్తుంది.
- ఇంటర్నల్ టెస్ట్‌లలో వేసిన మార్కులు మరియు గ్రేడులను ఈ కమిటీ పరిశీలిస్తుంది.
- కమిటీ పరిశీలించి ఆమోదించిన తరువాతే ఇంటర్నల్ పరీక్షల మార్కులను ఎస్.ఎస్.సి.బోర్డుకు ఆన్‌లైన్ ద్వారా సమర్పించాల్సివుంటుంది.

**ఉత్తీర్ణతకు పొందాల్సిన కనీస మార్కులు :**

- ఉత్తీర్ణత పొందాలంటే భాష మరియు భాషేతర సబ్జెక్టులకు ఒక్కొక్కదానిలో కనీసం 35% మార్కులు రావాలి.
- ఇంటర్నల్ (ఫార్మేటివ్ అసెస్‌మెంట్) పరీక్షలోను మరియు పబ్లిక్ పరీక్షల్లోను (సమ్మేటివ్ అసెస్‌మెంట్) రెండింటిలోను విద్యార్థి అర్హతపొందాల్సి వుంటుంది.
- భాషేతర సబ్జెక్టుల్లో విద్యార్థి రెండు పేపర్లలోను ఉత్తీర్ణత పొందాల్సివుంటుంది. ఏ ఒక్క పేపర్లోనైనా 14 మార్కులు రాకపోతే ఆ సబ్జెక్టులో విద్యార్థి ఉత్తీర్ణత కానట్టే పరిగణిస్తారు.
- ఇంటర్నల్ (ఫార్మేటివ్ అసెస్‌మెంట్) పరీక్షలో ప్రతీ సబ్జెక్టుకు 20 మార్కులు వుంటాయి. భాషేతర సబ్జెకు (సైన్సు, గణితం, సోషల్ స్టడీస్) లకు మాత్రం ఒక్కొక్క పేపర్‌కు 10 మార్కులు వుంటాయి.
- ఇంటర్నల్ (ఫార్మేటివ్ అసెస్‌మెంట్) పరీక్షల్లో కనీసం 7 మార్కులు సాధించాలి. భాషేతర సబ్జెక్టులకు (సైన్సు, గణితం, సోషల్ స్టడీస్)లలో పేపర్ ఒక్కింటికి 3.5 మార్కులు చొప్పున మొత్తం ఆ సబ్జెక్టులో 7 మార్కులు సాధించాలి.
- ఎక్స్‌టర్నల్ (పబ్లిక్) పరీక్షల్లో 80 మార్కులకుగాను 28 మార్కులు సాధిస్తేనే ఉత్తీర్ణత పొందినట్లు.
- ప్రతీ సబ్జెక్టులో ఉత్తీర్ణతకు ఇంటర్నల్‌లో 7 మార్కులు, ఎక్స్‌టర్నల్‌లో 28 మార్కులు మొత్తం 35 మార్కులు సాధించాలి.
- ద్వితీయభాష (తెలుగు / హిందీ)లలో కూడా 35% మార్కులు సాధిస్తేనే ఉత్తీర్ణత పొందినట్లుగా పరిగణిస్తారు.

**గ్రేడింగ్ :** 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు ఈ క్రింది చూపిన విధంగా గ్రేడింగ్ ఉంటుంది.

| Grade | Marks in Languages (100 marks) | Marks in Non - Languages (50 marks) | Grade Point |
|---|---|---|---|
| **A1** | 91 నుండి 100 మార్కులు | 46 నుండి 50 మార్కులు | **10** |
| **A2** | 81 నుండి 90 మార్కులు | 41 నుండి 45 మార్కులు | **9** |
| B1 | 71 నుండి 80 మార్కులు | 36 నుండి 40 మార్కులు | 8 |
| **B2** | 61 నుండి 70 మార్కులు | 31 నుండి 35 మార్కులు | **7** |
| **C1** | 51 నుండి 60 మార్కులు | 26 నుండి 30 మార్కులు | **6** |
| **C2** | 41 నుండి 50 మార్కులు | 21 నుండి 25 మార్కులు | **5** |
| **D1** | 35 నుండి 40 మార్కులు | 18 నుండి 20 మార్కులు | **4** |
| **D2** | 0 నుండి 34 మార్కులు | 0 నుండి 17 మార్కులు | **3** |

**సహపాఠ్యాంశాలు -మూల్యాంకనం :**

- సహపాఠ్యాంశాలు అయిన శారీరక–ఆరోగ్యవిద్య, కళలు – సాంస్కృతిక విద్య, విలువల విద్య & జీవననైపుణ్యాలు, పనివిద్య–కంప్యూటర్‌విద్యలను కూడా పాఠశాలల్లో పాఠ్యాంశాలుగా బోధించాలి.
- టైంటేబుల్‌నందు వీటికి ప్రత్యేకంగా పీరియడ్స్ కేటాయించాలి.
- ప్రతీ అంశానికి 50 మార్కులు కేటాయించాలి.
- వీటికి పబ్లిక్ పరీక్షలు నిర్వహించరు.
- సంవత్సరములో మూడుసార్లు (క్వార్టర్లీ, హాఫ్‌ఇయర్లీ, ఎన్యువల్లీ) వీటిని మూల్యాంకనం చేస్తారు. టీచర్లు వీటిని నిర్వహించి గ్రేడులు ఇవ్వాల్సివుంటుంది.

- మూడు పరీక్షల్లో వచ్చిన మార్కుల సరాసరి ద్వారా గ్రేడులను లెక్కించి, మానిటరింగ్ కమిటీ ఆమోదించి తరువాత ఆన్‌లైన్‌ద్వారా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు ప్రధానోపాధ్యాయుల పంపించాల్సివుంటుంది.
- వీటికి 5 పాయింట్ గ్రేడ్ స్కేల్ ద్వారా గ్రేడులను కేటాయించాలి. ఈ గ్రేడులను 10వతరగతి మార్క్స్ మెమోలో వీటిని నమోదుచేస్తారు.

**5 పాయింట్ గ్రేడ్ స్కేల్**

| శాతం | గ్రేడు | వివరణాత్మక సూచనలు |
|---|---|---|
| 91-100 | A+ | అత్యున్నత ప్రతిభను కనబరచారు. కొనసాగించండి |
| 71-90 | A | చాలా బాగున్నది. అత్యున్నత ప్రతిభను కనబరచడానికి ప్రయత్నించండి |
| 51-70 | B+ | బాగుంది. మీరు కొంచెం కృషిచేస్తే ఇంకా పైస్థాయికి చేరగలరు. |
| 41-50 | B | ఫరవాలేదు. మీరు కృషిచేస్తే ఇంకా మంచి ఫలితాలు సాధించగలరు. |
| 0-40 | C | నామమాత్రంగా చేయగలుగుతున్నారు. ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. |

- సహపాఠ్యాంశాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉపాధ్యాయులకు వుంది. అలా కానిపక్షంలో ఈ క్రిందివిధంగా సహపాఠ్యాంశాలను ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుడు కేటాయించాలి.
  - విలువల విద్య - జీవననైపుణ్యాలు - భాషోపాధ్యాయులు / సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు
  - కళలు - సాంస్కృతిక విద్య - భాషోపాధ్యాయులు / సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు
  - పనివిద్య-కంప్యూటర్‌విద్య - సైన్సు టీచర్లు
  - శారీరక-ఆరోగ్యవిద్య - వ్యాయామోపాధ్యాయులు / బైలాజికల్ సైన్సు టీచర్

**ప్రశ్నాపత్రాలు - స్వభావం :**

- పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలలోని ప్రశ్నలు జ్ఞాపకముంచుకొని రాయడానికి, బట్టీపట్టి రాయడానికి వీలుగా ఉండకూడదు. ఈ ప్రశ్నలు పిల్లలు ఆలోచించి రాసేలా వుండాలి.
- ప్రశ్నలకు సమాధానాలు ఒకేరకంగా రాయడానికి బదులు బహుళ సమాధానాలు వచ్చేలా ప్రశ్నల స్వభావం ఉండాలి.
- ఒకసారి పబ్లిక్ పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు తిరిగి మళ్లీ ఇవ్వరాదు.
- పాఠ్యాంశంలోని అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలను ఎట్టిపరిస్థితిలో ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరాదు.

**ప్రశ్నల సంఖ్య :**

- భాషేతర సబ్జెక్టులలో(సైన్సు, గణితం, సోషల్‌స్టడీస్) ప్రశ్నలు క్రింది విధంగా వుండాలి.

  ఎ) వ్యాసరూప ప్రశ్నలు బి) లఘుప్రశ్నలు సి) అతిలఘు ప్రశ్నలు

  డి) లక్ష్యాత్మక ప్రశ్నలు (బహుళైచ్ఛిక ప్రశ్నలు)
- ప్రతి ప్రశ్నాపత్రంలో వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గతంగా ఎంపికచేసుకొని (ఇంటర్నల్ ఛాయిస్) రాసే అవకాశం వుంటుంది.

- భాషేతర సబ్జెక్టులకు (గణితం, సైన్సు, సోషల్‌స్టడీస్) ప్రశ్నలు ఈ క్రింది విధంగా వుంటాయి.

  వ్యాసరూప ప్రశ్నలు 4 ఒక్కొక్కటి 4 మార్కులు - 16 మార్కులు

  లఘు ప్రశ్నలు 6 ఒక్కొక్కటి 2 మార్కులు - 12 మార్కులు

  అతిలఘు ప్రశ్నలు 7 ఒక్కొక్కటి 1 మార్కు - 7 మార్కులు

  లక్ష్యాత్మక ప్రశ్నలు 10 ఒక్కొక్కటి 1/2 మార్కు - 5 మార్కులు

- భాషా అంశాల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ) ప్రశ్నలు క్రింది విధంగా వుండాలి.

  (ఎ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం మరియు (బి) రాయడం **- 20మార్కులు**

  (సి) సృజనాత్మక వ్యక్తీకరణ**- 40 మార్కులు** (డి) పదజాలం మరియు (ఇ) వ్యాకరణం **- 20 మార్కులు**

- భాషా అంశాల్లో (ఇంగ్లీషు) ప్రశ్నలు క్రింది విధంగా వుండాలి.

  ఎ) ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం. బి) సృజనాత్మక వ్యక్తీకరణ

  సి) పదజాలం డి) వ్యాకరణం

**పరీక్షాపత్రాల మూల్యాంకనం :**

- ప్రశ్నలు విశ్లేషణాశక్తిని, వ్యక్తీకరణ శక్తిని, స్వీయరచనా శక్తిని కలిగియుంటాయి కాబట్టి జవాబుపత్రాలను తగుజాగ్రత్తతో మూల్యాంకనం చేయాలి.
- పబ్లిక్ పరీక్షల అనంతరం అవసరమైతే జవాబుపత్రాలను మళ్లీ దిద్దే అవకాశం కూడా కల్పించాలి.
- పరీక్షాపత్రాల మూల్యాంకనం చేసే మార్గదర్శకాలను ఎస్.సి.ఆర్.టి. తయారుచేస్తుంది. ఉపాధ్యాయులకు శిక్షణకూడా ఇస్తారు.

**ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు :**

- పాఠశాలలో పాఠ్యాంశాలు మరియు సహపాఠ్యాంశాల అమలుకు, ఉపాధ్యాయుల సంసిద్ధతకు, పాఠ్యప్రణాళికల తయారీకి, అభ్యసనా ప్రక్రియకు, పరీక్షల నిర్వహణకు ప్రధానోపాధ్యాయుడు మొదటిస్థాయి పర్యవేక్షకుడిగా వ్యవహరించాలి.
- ఉపాధ్యాయుల్లో మరియు విద్యార్థుల్లో వున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి.
- స్టడీ మెటీరియల్స్ & గైడ్స్‌ల వినియోగం లేకుండా చూడాలి.
- అంతర్గత (ఇంటర్నల్) పరీక్షల అమలు, సంబంధిత రికార్డ్స్‌నందు ఫలితాలను ఉపాధ్యాయులు నమోదు చేసేటట్టు చూడాలి. అన్ని రికార్డులను సక్రమంగా పరిశీలించిన తరువాతే మోడరేషన్ కమిటీ ముందు తనిఖీకి సిద్ధం చేయాలి.
- సహపాఠ్యాంశాలకు కూడా గ్రేడులను ఇచ్చి సంబంధిత అధికారులకు సమర్పించాలి.
- ప్రభుత్వం నిర్ధేశించిన కాలనిర్ణయపట్టిక ఆధారంగా పరీక్షలను నిర్వహించి, ఫలితాలను రిజిష్టర్స్‌నందు నమోదు చేయించి, విద్యార్థుల క్యుములేటివ్ రికార్డులను అప్‌డేట్ చేస్తుండాలి.
- ఉపాధ్యాయుల పనివిధానాన్ని ప్రతీనెల తప్పక సమీక్షించాలి. మినిట్స్‌ను నమోదు చేయాలి.
- ప్రధానోపాధ్యాయుడు పాఠశాల అకడమిక్ గైడ్‌గా వ్యవహరించాలి. పాఠ్యపుస్తకాలు, హేండ్‌బుక్స్, ఇతర రిసోర్స్ పుస్తకాలపై తప్పక అవగాహన వుండాలి.
- ఉపాధ్యాయుల బోధనను తప్పక పర్యవేక్షిస్తూ వారికి మార్గదర్శకం వహించాలి. సలహాలు, సూచనలు ఇవ్వాలి.

**ఉపాధ్యాయుల బాధ్యతలు :**

- ఉపాధ్యాయులు నూతన పాఠ్యపుస్తకాల్లో గల అంశాలను అమలుచేయుట, ప్రాజెక్టు వర్క్స్, ప్రయోగాలు, ఫీల్డ్‌ట్రిప్స్, సమాచార సేకరణ వగైరాలను తప్పక చేయాలి.
- పాఠ్యాంశాల చివరన ఇచ్చిన అభ్యాసాలను విద్యార్థులు సొంతంగా తయారుచేయించేలా చూడాలి. విద్యార్థులు ఆయా అభ్యాసాలకు జవాబులను గైడ్స్, స్టడీమెటీరియల్ ద్వారా చూసిరాసే విధానాన్ని ప్రోత్సహించరాదు.
- విద్యార్థుల మధ్య చర్చలకు ఆస్కారం ఇచ్చే అభ్యాసాలను తప్పక చేయించాలి.
- తమకు ప్రధానోపాధ్యాయుడు అప్పగించిన పాఠ్యాంశాలను, సహపాఠ్యాంశాలను సమర్ధవంతంగా నిర్వహించాలి.
- ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్‌మెంట్స్‌ను నిర్ధేశించిన విధంగా నిర్వహించి, ఫలితాలను సంబంధితరికార్డ్సునందు నమోదుచేసి ప్రధానోపాధ్యాయుని పరిశీలనార్థం సమర్పించాలి.
- వెనుకబడిన విద్యార్థులను ఎప్పటికప్పుడు గుర్తించి, రెమీడియల్ టీచింగ్ చేయాలి.
- శిక్షణా కార్యక్రమాల్లో ఇచ్చిన హేండ్‌బుక్స్‌ను, మాడ్యూల్స్‌ను తప్పనిసరిగా చదివి వాటిలో అంశాలను అమలుచేయాలి.
- ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా రిఫరెన్స్ బుక్స్‌ను, పత్రికలను, జర్నల్స్‌ను చదువుతుండాలి. సెమినార్స్, శిక్షణా కార్యక్రమాలకు తప్పక హాజరుకావాలి.
- సాంవత్సరిక, యూనిట్ పాఠ్యప్రణాళికలను ముందుగా సిద్ధం చేసుకోవాలి. వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి.
- విద్యార్థులను అభ్యసనా కార్యక్రమంలో నిరంతరం ప్రోత్సహిస్తుండాలి. వారిలోవున్న అంతర్గత సామర్థ్యాలను వెలికితీసేవిధంగా వ్యవహరిస్తుండాలి.

**ముగింపు :**

బట్టీపట్టడాన్ని, సమాచారాన్ని గుర్తుపెట్టుకోవడమనే తరగతగది ప్రక్రియల స్థానంలో విశ్లేషణాత్మక ఆలోచనలతో సొంతంగా జ్ఞాన నిర్మాణం చేసుకోవడం, సొంతంగా తమ ఆలోచనలను, భావాలను వ్యక్తపరిచేటట్లు చేయడం ఈ నిరంతర సమగ్ర మూల్యాంకనం లక్ష్యం. మూల్యాంకనం ద్వారా పిల్లల అభ్యసన సామర్థ్యాలను, బోధనాభ్యసన విధానాలను మెరుగుపరుచుకోవడం మరియు నిరంతరం పరిశీలిస్తూ సవరణలు చేసుకోవడం ఈ విధానం ఉద్దేశ్యం.

ఈ విధానంలో ఉపాధ్యాయుడు కేవలం బోధనచేసే పనిముట్టుగా కాక, విద్యార్థిని నిరంతరం చేయిపట్టి నడిపించే మార్గదర్శకుడు కావాలి. తరగతిగదిలో బోధనభ్యసన ప్రక్రియలో సలహాదారునిగా వ్యవహరించగలగాలి. ఆ దిశగా ఉపాధ్యాయుల్ని నడిపించే నాయకునిగా ప్రధానోపాధ్యాయుడు వ్యవహరించగలగాలి. అప్పుడే ఈ నిరంతర సమగ్ర మూల్యాంకన విధానాన్ని పాఠశాలల్లో పటిష్టంగా అమలుచేయగలమని ఆశిస్తున్నాం. ఈ నూతన విధానంలో కూడా మన జిల్లాకు పదవతరగతి ఫలితాల్లో మంచి స్థానాన్ని తీసుకురావడానికి ఇప్పటినుండే కృషిచేయవలిసినదిగా కోరుకుంటున్నాం.

**www.goir.ap.gov.in అనే వెబ్‌సైట్ నుండి G.O.Ms.No. 17 ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.**

**సేకరణ మరియు కూర్పు:** ఎం.కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంధవరం, పద్మనాభం మండలం

## ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల ఫలితాల నమోదు రిజిష్టర్ (నమూనా మాత్రమే)

సూచన: ప్రభుత్వం విడుదల చేసే నమూనా రిజిష్టర్‌తో సరిచూసుకొనవలెను

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | అడ్మిషన్ నెం | పుట్టిన తేది | ఫార్మేటివ్ అసెస్‌మెంట్-1 | | | | | ఫార్మేటివ్ అసెస్‌మెంట్-2 | | | | | ఫార్మేటివ్ అసెస్‌మెంట్-3 | | | | | ఫార్మేటివ్ అసెస్‌మెంట్-4 | | | | | నాలుగు ఫార్మెటివ్స్ మొత్తం | సరాసరి మార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 | 4 | మొత్తం | 1 | 2 | 3 | 4 | మొత్తం | 1 | 2 | 3 | 4 | మొత్తం | 1 | 2 | 3 | 4 | మొత్తం | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |